ప్రతి యూనిట్ లోను పార్టీ సమావేశాలు నిర్వహించాలి

యూనిట్ ఇన్ ఛార్జ్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

ఎస్ఐఆర్ విషయంలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచన

అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, తీర్మానాలు చేయాలన్న ఎమ్మెల్యే సునీత



అనంతపురం,జూలై07.అక్షర టైమ్స్:- రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని 6మండలాల్లోని 59మంది యూనిట్ ఇన్ ఛార్జ్ లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రేపు బుధవారం యూనిట్ ఇన్ ఛార్జ్ ల సమావేశం నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయని.. ఆ మేరకు నియోజకవర్గ పరిధిలోని 59యూనిట్లలోనూ సమావేశాలు జరగాలన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలను కలుపుకొని సమావేశాలు నిర్వహించి.. మీ పోలింగ్ బూత్, గ్రామ, యూనిట్ స్థాయిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, సమస్యలు ఏమైనా ఉన్నాయా? వంటి వాటి మీద చర్చించాలన్నారు. అలాగే పనులు చేపట్టాల్సిన అంశాలపై తీర్మానాలు చేసి మై టిడిపి యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. బీఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫామ్ లు బిఎల్ఓలకు అందజేసేలా చూడాలన్నారు. కొన్నిచోట్ల అవగాహన లేక ప్రజలు వీటికి దూరంగా ఉంటున్నారని.. అయితే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన పార్టీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోసారి బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్, మండల ఇన్ ఛార్జ్ లు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

సర్ గడువు పెంచాలి

ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారు

ఓటరు నమోదుకు 2002 ప్రామాణికంగాది తీసుకోవడాన్ని ఉపసంహరించాలి

సర్ ప్రక్రియను గ్రామసభలు,వార్డు సభల ద్వారా చేపట్టాలి

యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్

మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్

అనంతపురం,జూలై07.అక్షర టైమ్స్:- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ దేశ పౌరుడు తన ఓటు హక్కును నిరూపించుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉందని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ లు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎన్నికల కమిషన్ 16 రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాలలో మూడవ విడత నోటిఫికేషన్ ద్వారా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ప్రకటించిన రెండు నోటిఫికేషన్ల ద్వారా ఆరు రాష్ట్రాలలో జరిగిన ఈ ప్రక్రియ తో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆరు రాష్ట్రాలలో ఆరు కోట్ల 50 లక్షల ఓటర్లను పూర్తిగా తొలగించారని తెలిపారు. ఓటర్ల సవరణ కార్యక్రమం 1951 నుంచి ప్రతి 20 సంవత్సరాలకి ఒకసారి జరుగుతోందన్నారు. కానీ స్వయం ప్రతిపత్తిగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ పెద్దల నిర్ణయాలతో తన వ్యవహార శైలిని నడుపుతోందని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనివల్ల దేశ పౌరులు తమ స్వతంత్ర ప్రతిపత్తి అయిన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. ఇటీవల ప్రకటించిన మూడవ విడత సర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్లలో అదేవిధంగా దేశ పౌరులలో అనేక సందిగ్ధం నెలకొని ఉందని, దానిని నివృత్తి చేసే కనీస వ్యవహారాన్ని కూడా నడిపించకుండా కేవలం ప్రజలను ఓటర్లను మభ్యపెట్టేందుకు ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా కోట్ల ఓటర్లను తొలగించారని వార్తలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 100 శాతం తాము ఎన్యుమరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేశామని చెబుతున్నారని, ఇది పూర్తిగా అవాస్తవమని, తాము విచారించిన ప్రతి చోట కూడా తమకు ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదనే సమాధానం లభిస్తోందని తెలిపారు. కనీసం దీనిపై సమగ్ర విచారణ చేసి పరిశీలించాల్సిన ఉన్నతాధికారులు కేవలం సాయంత్రం సమయంలో నివేదికలను అందిస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో వాటి వివరాలు నమోదు పూర్తిగా వెనుకబాటుకు గురవుతోందని తెలియజేశారు. ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత పార్టీలకు సంబంధించిన వారి వద్దనే ఉంచుకొని 100శాతం అందించారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయన్నారు. ఇలాంటి అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జరుగుతున్న ఎసఐఆర్ ప్రక్రియకు సంబంధించి లోటుపాట్లను సరిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యవహారంలో 2002 ఓటరు జాబితాను ఏ విధంగా ప్రామాణికంగా చేసుకున్నారని ప్రశ్నించారు. 2002 ప్రామాణికంగా అయితే 20 సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కార్యక్రమాన్ని 2026 ఎందుకు పెంచారని ప్రశ్నించారు. సర్ ప్రక్రియకు సంబంధించి మరో వారం రోజులలో దరఖాస్తులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి అందించాలని నిబంధనలను పెట్టారని, ప్రస్తుతం ఓటర్లలో అనేకమైన అనుమానాలు సందిగ్ధం నెలకొని ఉన్న నేపథ్యంలో వాటిని ఎలా పూర్తి చేయాలని కనీస సామర్థ్యం కూడా లేని విధంగా ప్రస్తుత పరిస్థితి కొనసాగుతోందని, దీనిని ఆధారంగా చేసుకుని ఎసఐఆర్ ప్రక్రియకు సంబంధించి మరో నెల పాటు గడువును పెంచాలని యునైటెడ్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు బాషా (టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్), బాబాషా, అల్లీపీరా, జాకీర్, చాంద్ బాషా, షఫీ, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జట్టులో కదిరి క్రికెటర్ తరుణ్ కుమార్‌కు చోటు

అండర్-19 దక్షిణ మండల అంతర్ జిల్లా పోటీల్లో అనంతపురం జట్టుకు ప్రాతినిధ్యం

ప్రతిభకు గుర్తింపుగా బ్యాటింగ్ గ్లోవ్స్ అందజేసిన అసిఫ్

కదిరి,జూలై07.అక్షర టైమ్స్:- క్రీడా ప్రతిభతో మరోసారి కదిరి పేరు రాష్ట్ర స్థాయిలో మార్మోగింది. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసిఏ) ఆధ్వర్యంలో వైఎస్సార్ జిల్లా కడపలో జరుగుతున్న దక్షిణ మండల అంతర్ జిల్లా అండర్-19 బాలుర క్రికెట్ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టులో కదిరికి చెందిన యువ క్రికెటర్ తరుణ్ కుమార్ ఎంపిక కావడం స్థానిక క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపింది. ఇటీవల అనంతపురంలో నిర్వహించిన జిల్లా ప్రాబబుల్స్ ఎంపిక పోటీల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన తరుణ్ కుమార్ అద్భుతమైన బ్యాటింగ్‌తో సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు. వరుసగా 86, 61 పరుగులు సాధిస్తూ రెండు అర్ధ సెంచరీలతో తన ప్రతిభను నిరూపించుకుని జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే సామర్థ్యాన్ని ప్రదర్శించిన అతడిపై జిల్లా క్రికెట్ వర్గాలు పెద్ద ఆశలు పెట్టుకున్నాయి. జిల్లా జట్టుకు ఎంపికైన సందర్భంగా తరుణ్ కుమార్‌ను ప్రోత్సహిస్తూ చిప్ సొల్యూషన్స్ సంస్థ యజమాని, సీనియర్ క్రికెటర్ అసిఫ్ బ్యాటింగ్ గ్లోవ్స్‌ను బహుకరించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొంటూ, రాష్ట్ర స్థాయిలోనూ రాణించి కదిరికి మరిన్ని కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కదిరి మండల క్రికెట్ సంఘం కోశాధికారి ముబారక్, సీనియర్ క్రీడాకారులు పతి, గౌస్, లోకేష్, భరత్, మోహన్, బన్ను పాల్గొని తరుణ్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే, కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షులు కందికుంట వెంకట ప్రసాద్, సంఘ సభ్యులు, ఆర్టీసీ కదిరి రీజియన్ ఆర్డీ రఘురామ్, సిబ్బంది తరుణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రస్తుత పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్ర, జాతీయ స్థాయి జట్లకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. యువ ప్రతిభను ప్రోత్సహించడంలో కదిరి క్రికెట్ వర్గాలు నిరంతరం ముందుంటుండగా, తరుణ్ కుమార్ ఎంపిక స్థానిక యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

మానవత్వమే మహోన్నతం

వృద్ధురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కందికుంట

శస్త్రచికిత్సకు మార్గం సుగమం చేసిన డైమండ్ ఇర్ఫాన్, తుమ్మల అర్బాజ్

సూర్య చారిటబుల్ ట్రస్ట్ కృతజ్ఞతలు..

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని ప్రశంసలు

కదిరి,జూలై06.అక్షర టైమ్స్:- ఆపదలో ఉన్న ఓ నిరాశ్రయ వృద్ధురాలికి అండగా నిలిచి, ఆమెకు ప్రాణాధారమైన శస్త్రచికిత్స జరిగేలా సహకరించిన కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, 22వ వార్డు ఇన్‌చార్జ్ తుమ్మల అర్బాజ్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని సూర్య చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం కొనియాడింది. వారి సహకారంతో చికిత్స విజయవంతంగా పూర్తికావడంతో ట్రస్ట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. శ్రీ సత్యసాయి జిల్లా అమ్మడుగూరు మండలం మహ్మదాబాద్‌లోని సూర్య చారిటబుల్ ట్రస్ట్‌లో గత 11 నెలలుగా ఆశ్రయం పొందుతున్న కర్ణాటకకు చెందిన వృద్ధురాలు గంగులమ్మను కొందరు ఆశ్రమంలో వదిలి వెళ్లిన తర్వాత, ట్రస్ట్ యాజమాన్యం ఆమెకు ఆహారం, వైద్యం, నివాసం, సంరక్షణ కల్పిస్తూ కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ వస్తోంది. ఆశ్రమంలో చేరిన తర్వాత ఆమె ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించారని ట్రస్ట్ అధినేత లక్ష్మీదేవమ్మ తెలిపారు. అయితే ఇటీవల ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో గంగులమ్మ తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు శస్త్రచికిత్స తప్పనిసరి అని సూచించారు. అయితే శస్త్రచికిత్సకు రక్త సంబంధీకుల సమ్మతి అవసరమని చెప్పడంతో ట్రస్ట్ నిర్వాహకులు బంధువులను సంప్రదించినప్పటికీ, వారు ఆసుపత్రికి రావడానికి నిరాకరించినట్లు వెల్లడించారు. దీంతో చికిత్స నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ వెంటనే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వైద్యులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం 22వ వార్డు ఇన్‌చార్జ్ తుమ్మల అర్బాజ్ స్వయంగా చొరవ తీసుకుని గంగులమ్మ బంధువుల్లో ఒకరైన చలపతిని ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యులతో మాట్లాడించి అవసరమైన సమ్మతి ప్రక్రియ పూర్తి చేయించారు. దీంతో సోమవారం గంగులమ్మకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించడంతో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ, "అనాథలా మారిన ఓ వృద్ధురాలి ప్రాణాలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, 22వ వార్డు ఇన్‌చార్జ్ తుమ్మల అర్బాజ్ చేసిన సహాయం ఎన్నటికీ మరువలేనిదని" అన్నారు. వారి సేవా భావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో కీలకంగా సహకరించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఖాసిం, ఎస్సీ సెల్ నాయకులు పిచ్చిలి శంకరంలకు కూడా ట్రస్ట్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

హైలైట్ :

బంధువులు దూరమైన వేళ.. మానవత్వం దగ్గరైంది. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల చొరవతో వృద్ధురాలికి ప్రాణాధారమైన శస్త్రచికిత్స విజయవంతం కావడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

సమన్వయంతో 11న లోక్ అదాలత్ ను విజయవంతం చెయ్యండి

అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు సూచన

హిందూపురం,జూలై07.అక్షర టైమ్స్:- పోలీసు అధికారులు, న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి జాతీయ మెగా లోక్ అదాలత్ ను గదాలకు విజయవంతం చేయాలని అదనపు జిల్లా జడ్జి వి వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి హేమలత, జూనియర్ సివిల్ జడ్జిలు నిఖిల్ రెడ్డి, లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి మెగా లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, నిబంధనల మేరకు రాజీ కాదగిన కేసులను ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఈనెల 11వ తేదీన ప్రత్యేక బెంచ్ లను ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కక్షిదారులకు లోక్ అదాలత్ లోకేసులు పరిష్కరించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను పోలీసులు న్యాయవాదులు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా పోలీసు స్టేషన్ల వారీగా సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలు కేసులను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. న్యాయశాఖ పరంగా అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని న్యాయమూర్తులు తెలిపారు. చెక్ బౌన్స్, మున్సిపాలిటీ, బిఎస్ఎన్ఎల్, బ్యాంక్, భరణం వంటి కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, ఎస్సైలు, ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి చిన్నారి జర్షితకు ప్రపంచ గుర్తింపు

ఏడేళ్ల వయసులోనే 100 కూచిపూడి ప్రదర్శనలు..

వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియాలో స్థానం

తాడిపత్రి,జూలై07.అక్షర టైమ్స్:- సంకల్పం, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఏడేళ్ల చిన్నారి జర్షిత నిరూపించింది. రెండేళ్ల వ్యవధిలోనే వరుసగా 100 కూచిపూడి నృత్య ప్రదర్శనలు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియాలో చోటు సంపాదించింది. తాడిపత్రి పట్టణానికే కాదు, అనంతపురం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. వందన డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువులు ప్రవీణ్, వందనల శిక్షణలో జర్షిత నృత్యకళను అభ్యసించింది. గత మే 24న ఇండోనేషియాలోని బాలి ద్వీపంలో 100 వ కూచిపూడి ప్రదర్శనను విజయవంతంగా పూర్తి చేసింది. ఆమె అసాధారణ ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియా సంస్థ సర్టిఫికెట్ అందజేసి సత్కరించింది. ఈ ఘనత సాధించిన జర్షితను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఆమెకు శిక్షణ అందించిన గురువులు ప్రవీణ్, వందనలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై తెలుగు సంస్కృతి వైభవాన్ని చాటాలని ఆకాంక్షించారు.

నేటి చిన్నారులకు జర్షిత ఆదర్శం

నేటి తరం పిల్లల్లో చాలామంది మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్స్, సామాజిక మాధ్యమాలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు.దీనికి ప్రత్యక్షంగా పరోక్షంగా తల్లిదండ్రులు అన్నది కాదనలేని వాస్తవం. అయితే పిల్లలలో దాగి ఉన్న ప్రత్యేకతను కొందరి తల్లి తండ్రులు వెలికితీస్తారు. సరియైన గురువు దగ్గరికి చేరుస్తారు. కళలపై మక్కువ పెంచుకుని, ప్రతిరోజూ కష్టపడి సాధన చేసి ప్రపంచ రికార్డు సాధించిన జర్షిత ప్రతి చిన్నారికి స్ఫూర్తిదాయకం. అదేవిధంగా చిన్నారి తల్లితండ్రులు సైతం తల్లితండ్రులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి సరైన దిశలో నడిపిస్తే వారు ప్రపంచ వేదికలపై భారతదేశానికి, తెలుగు రాష్ట్రాలకు పేరు తీసుకురాగలరని ఈ విజయం మరోసారి చాటిచెప్పింది. జర్షిత సాధించిన ప్రపంచ రికార్డు ఒక వ్యక్తిగత విజయమే కాదు... నేటి తరం చిన్నారులకు "కలలు కనండి... కష్టపడండి... ప్రపంచం మిమ్మల్ని గుర్తిస్తుంది" అనే గొప్ప సందేశాన్ని అందిస్తోంది.

చిన్నవడుగూరులో ఇరు వర్గాల ఘర్షణ

పెద్దవడుగూరు,జూలై07.అక్షర టైమ్స్:- ఇదివరకు ప్రశాంతంగా ఉన్న సమస్యాత్మక ఆ గ్రామం నేడు రెండు వర్గాలు ఘర్షణతో మళ్ళీ ఫ్యాక్షన్ గొడవల వైపు పయనించేలా కనిపిస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వైకాపా నేత మదన్మోహన్ రెడ్డి సోమవారం రాత్రి మద్యం మత్తులో తెదేపా నాయకుడు దివాకర్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి తెదేపా నాయకులందరినీ నానా దుర్భాషలాడుతూ వీరంగం సృష్టించాడని దీంతో మంగళవారం ఉదయం తెదేపా నాయకులు కార్యకర్తలు మదన్మోహన్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి రాత్రి సమయంలో ఎందుకు అలాగా దూషించారంటూ ప్రశ్నించగా అతను కత్తి తీసుకొని కార్యకర్తలు నాయకులు పై దాడికి ప్రయత్నించాడు ఈ క్రమంలో భాస్కర్ అనే కార్యకర్తకు కొడవలి వేటు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు గాయపడిన అతన్ని చికిత్స కోసం పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాఘవేంద్రప్ప తెలిపారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షుడు మాలపాటి శ్రీనివాసులకు ఘన సన్మానం



ఉరవకొండ,జూలై 07.అక్షర టైమ్స్:- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉరవకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మాలపాటి శ్రీనివాసులను ఉరవకొండ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలోపేతానికి మూలమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వృత్తిపరమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జెమిని రామాంజనేయులు, జమీల్ బాషా, సాయి కృష్ణ, ఉమాపతి తదితరులు పాల్గొని మాలపాటి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్లూరులో ఓటర్ల జాబితా
సవరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ

పామిడి/గార్లదిన్నె,జూలై07.అక్షర టైమ్స్:- గార్లదిన్నె మండలంలోని కల్లూరుగ్రామంలో, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్ ఐఆర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల సవరణ జాబితాప్రక్రియను పరిశీలించారు.అత్యంత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్క అర్హులైన ఓటరు పేరు జాబితాలో మిస్ కాకుండా చూడాలని, తప్పులు లేకుండా ప్రతి ఓటు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని బిఎల్ఓ,బిఎల్ఏలను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో సవరణ జాబితా ఫారం పూర్తి చేయడంలో బి ఎల్ ఓలు,బి ఎల్ ఏలు 2002 ఓటర్ల జాబితా పై సతమతము కావలసిన అవసరము లేదని 2 పాస్ ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ జత చేసి ఇవ్వాలని ఓటర్లు అధికారులు సమస్యలపై ఊపిరిపీల్చుకున్నరు. ఎస్ ఐ ఆర్ వేగవంతం చేయాలని జూలై 14 ప్రతి ఒక్క బిఎల్ఓలు తహసిల్దార్ కు అందజేయాలన్నారు. ఇందుకు ఓటర్లు అధికారులకు మరింతగా సహకరించి ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తక్షణమే అందజేయాలి లేకుంటే జూలై 21 విడుదల అయ్యే నూతన ఓటర్ల సవరణ జాబితాలో ఓటు గల్లంతయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. బిఎల్ఓలు బిఎల్ ఎలకు, ఆశావర్కర్లు, అంగనవాడివర్కర్లు సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్,తహసిల్దార్ ఈరమ్మ, సచివాలయం సిబ్బంది, అలాగే సింగనమల నియోజకవర్గం వైయస్ ఆర్ పార్టీ బూత్ కమిటీ ఓబి రెడ్డి,గార్లదిన్నే మండలం బూత్ కమిటీ సుంకురెడ్డి,బిఎల్ఎ లు రఘు,దేవా, హరీష్,చితంబరరెడ్డి. భాస్కర్ రెడ్డి, ప్రసాద్, భాషా , రాఘవేంద్ర, కరీమ్,ఉప్పర రామంజి,మహేష్,జగన్ తదితరులు హాజరయ్యారు. ఓటర్ల జాబితా పకడ్బందీగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.

దళితుల భూములు దళితులకే చెందాలి

పాలికి లక్ష్మమ్మ భూమి నీ కబ్జా చేసిన ఇక్కలూరి సుబ్బిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి
ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుల్లాయప్ప

అనంతపురం/రూరల్,జూలై07.అక్షర టైమ్స్:- గార్లదిన్నె మండలం కోటంక గ్రామం దళిత రైతు పోలికి లక్ష్మమ్మ భూమి సమస్య పై బండారు కుల్లాయప్ప ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబరు మరియు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ వెళ్లి ఆమె పొలంను సందర్శించినారు.సర్వేనెంబర్ 101-3ఎ లో 2ఎకరాముల పొలంను గత 50 సంవత్సరాలుగా సాగుచేసుకొని జీవనం కొనసాగిస్తూ ఉన్నారు కానీ అదే సర్వే నంబర్ లో గల రైతు సుబ్బిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు పోలికి లక్ష్మమ్మ భూమి చుట్టూ ప్రహరీ గోడ కట్టి భూమిని ఆక్రమించుకోవడం జరిగింది. ఈ విషయంపై లక్ష్మమ్మ కొడుకులు అతని దగ్గర చాలాసార్లు మా పొలం మాకు వదలండి మీ పొలం కి హద్దుకు వేసుకొండి అని చెప్పిన వారు వినకుండా కులం పేరుతో దుర్భాషలాడి దౌర్జన్యంగా సాగు చేసుకుంటూ వీరిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నారు. ఇదే విషయం పై దళిత సంఘం నాయకులు కలిసి గార్లదిన్నె ఎస్ఐ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది నాయకులు మాట్లాడుతూ దళిత రైతు లక్ష్మమ్మ గారి పొలంను ప్రభుత్వం వారు రికార్డు పరంగా కబ్జాకు గురైన భూమిని విడిపించి ఆమెకు న్యాయం చేసి, కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగా గోపాల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బండారు కుల్లాయప్ప, మరియు చికలగురికి మరెన్న,షేక్షనిపల్లి రమేష్,రేగటి భీమా, ప్రసాద్ నాయక్, ఎర్రిస్వామి, సూర్యం,అంజి కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పెద్దవడుగూరు,జూలై07.అక్షర టైమ్స్:- మండల కేంద్రమైన పెద్ద వడగూరు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మందకృష్ణ మాదిగ పుట్టినరోజు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు రాజు గౌరవ అధ్యక్షులు గూడూరు రంగస్వామి సీనియర్ నాయకులు భూపతి మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ను స్థాపించి అణగారిన పేదల కోసం, వికలాంగుల కోసం, మహిళల కోసం,విద్యార్థుల కోసం రాష్ట్రంలో,దేశంలో అనేక ఉద్యమాలను నిర్మించిన నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని తెలిపారు. మాదిగలకే కాకుండా అన్ని వర్గాల పేద ప్రజల సమస్యలపై ముందుండే నాయకుడని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు కార్యక్రమంలో అప్పేచెర్ల మద్దిలేటి పృథ్వి అరవిందు మద్దిలేటి కృష్ణ శ్రీరాములు శ్రీనివాసులు మధుసూదన తదితరులు పాల్గొన్నారు

రాఘవేంద్ర గ్రూప్స్ ఏజెన్సీ
దక్కించుకున్న టెండర్లను వెంటనే రద్దు చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు డిమాండ్

అనంతపురం/రూరల్,జూలై07.అక్షర టైమ్స్:- అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు మరియు ట్రైబల్ వెల్ఫేర్ కేజీబీవీ స్కూల్ లలో గత పది సంవత్సరాలుగా రాఘవేంద్ర గ్రూప్ ఏజెన్సీ తక్కువ ధరలకు సప్లై చేస్తామని అధికారులను మభ్యపెట్టి టెండర్లు దక్కించుకోవడం జరుగుతున్నది టెండర్లు దక్కిన తర్వాత రాఘవేంద్ర గ్రూప్స్ ఏజెన్సీ వారు నాసిరకమైన కాయగూరలను చిన్న సైజు కోడిగుడ్లను సప్లై చేస్తూ హాస్టల్లో ఉన్న ప్రిన్సిపాల్ లతో కుమ్మక్కయి ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలకు మోసం చేస్తూ వాళ్ళ కడుపులు మీద కొట్టి కోట్ల రూపాయలు దోచుకోవడం జరుగుతది కేజీబీవీ స్కూల్ లలో అయితే జీవో ప్రకారం ప్రతి సంవత్సరం కి ఒక్కసారి జరగవలసిన టెండర్లను ఐదు సంవత్సరాలకు ఒకసారి టెండర్లు దక్కించుకొని ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని స్కూళ్లలో కొత్త వారు ఎవరైనా టెండర్లు వేసిన వారికి ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లేదని అనేక కారణాలు చూపుతూ వారికి టెండరు దక్కకుండా కొంతమంది వ్యక్తులతో అధికారులకు చెప్పిస్తూ ఈ రాఘవేంద్ర గ్రూప్స్ ఏజెన్సీ వారు కొంతమంది సిండికేట్ గా ఏర్పడి కొత్తవారిని ఎవరిని స్కూళ్లల్లోకి రానివ్వకుండా రాఘవేంద్ర గ్రూప్ ఏజెన్సీ వారే టెండర్లు దక్కించుకొని కోట్ల రూపాయలు దోచుకోవడం జరుగుతోంది ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లు రాఘవేంద్ర ఏజెన్సీ దక్కించుకున్న టెండర్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి టెండర్లు రద్దు పరచి రాఘవేంద్ర గ్రూప్స్ ఏజెన్సీ ఫర్మును రద్దుచేసి కొత్తవారికి అవకాశం కల్పించాలని అదేవిధంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఉన్న కేజీబీవీ స్కూల్లో ట్రైబల్ వెల్ఫేర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఒక్కసారి పరిశీలిస్తే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని దళిత ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

గుత్తి బీజేపీ మండల అధ్యక్షుడిగా పాలమూరు బాబయ్య నియామకం

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి:
జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్

గుత్తి,జూలై07.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆదినారాయణ అనంతపురం జిల్లా గుత్తి మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గుత్తి మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా పాలమూరు బాబయ్యను పార్టీ ఆదేశాల మేరకు నియమించినట్లు ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడిని జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఘనంగా అభినందించారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రతి కార్యకర్త వ్యక్తిగత పదవులు, అధికారాల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ, దేశాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. నూతన మండల అధ్యక్షుడు పాలమూరు బాబయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గుత్తి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుని గుత్తి మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీసీ వెంకప్ప, ప్రధాన కార్యదర్శులు నూరుల్ హసన్ భాష, చామంతుల ప్రేమ్ కుమార్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రంగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బావిగడ్డ ఓబులయ్య, జిల్లా కార్యదర్శులు బలకా నారాయణ రెడ్డి, కవితా శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాంసెట్టి నాగరాజు, మోహన్ రెడ్డి, మహేంద్ర, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్. నారాయణ, మాణిక్యం, రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మయ్య, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎరుకల జానకిరామ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కందుల హేమలత, పట్టణ కార్యదర్శి శైలజ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరీం, సీనియర్ నాయకులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు రవి బాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు మూలంటి బాలకృష్ణ, సీనియర్ నాయకుడు కొండమల్ల రామాంజనేయులుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూర్ భాషా ముస్లిం(దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

తాడిపత్రి/టౌన్,జూలై07.అక్షర టైమ్స్:- అనంతపురం జిల్లా తాడిపత్రి లో దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆస్పత్రి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తాడిపత్రిలోని దూదేకుల సేవా సంఘం కార్యాలయం వద్ద ఆదివారం అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆస్పత్రి వైద్యుల సౌజన్యంతో దూదేకుల సేవా సంఘం వారు ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపులో గుండె జబ్బులు కంటి జబ్బులకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు.కిమ్స్ సవేర హాస్పిటల్ వైద్యులు డా" నాగేష్, ఈసీజీ నిపుణులు హనుమంతు కంటి వైద్యనిపుణులు ఇర్ఫాన్, సిబ్బంది సాంబ, ఏయా, ప్రతిమ, మోహన్ రెడ్డి లు ఉచిత వైద్య శిబిరానికి హాజరై దాదాపు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కింద అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రి లో ఉచితంగా ఆపరేషన్లో నిర్వహిస్తామన్నారు. ప్రతి ఏడాది దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అనవాయితీగా వస్తుంది. హాజరైన వారికి అల్పాహారం భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి దూదేకుల సేవ సంఘం అధ్యక్షులు కొండె కంటి హుస్సేన్ పీరా , ఉపాధ్యక్షులు వి. హుస్సేన్ పీరా , కోశాధికారి మహబూబ్ సాహెబ్,గౌరవాధ్యకులు, నేతాజీ దస్తగిరి, నాగ పీ రయ్య ,సంజప్ప, మహమ్మద్ అలీ, సంఘం ఫక్రుద్దీన్, కొండేకంటి నబి రసూల్ రాజకుల్లాయప్ప (చెక్ పోస్ట్) మహబూబ్ భాష,మస్తాన్,టీ. బాబయ్య, నసరుద్దీన్,మహమ్మద్ రఫీ డి.బాబయ్య, సిలర్, కుళ్ళాయప్ప, కడియాల హాజీ, మెకానిక్ దస్తగిరి, నజీర్, అబ్దుల్లా కొండె కంటికులయప్ప, బ్రహ్మయ్య మజీద్ భాష పైంటర్ నబి రసూల్ రియల్ ఎస్టేట్ నబి రసూల్ ఖాదర్ బాషా కార్పెంటర్ దూదేకుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పామిడిలో 29న గురుపౌర్ణమి పూజోత్సవం

శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నందు గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన



పామిడి,జూలై07.అక్షర టైమ్స్:- స్థానిక పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం సన్నిధి యందు ఈనెల 29 బుధవారమున గురు పౌర్ణమి సందర్భంగా పీఠాధిపతి సనారి. వీరయ్యస్వామి, లక్ష్మీదేవమ్మ దంపతుల ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మంగళవారం పత్రికా ప్రకటనలో వారు తెలిపారు. 29న వేదపండితులచేత వేకువ జామున 5 గంటల నుండి సాయిబాబాకు అభిషేకాలు అర్చనలు సరళీపూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బాబాకు ప్రీతికరమైన హారతుల సేవాకార్యక్రమం ప్రత్యేకంగా జరుగునని, ప్రతిఏటా మాదిరిగా 3,000 మందికి పైగా ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తదుపరి భజనలు మరియు భారత సాంప్రదాయంలో భాగంగా బాలికలచే కూచిపూడి భరతనాట్యం, తదుపరి గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. కావున భక్త జనావళి యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని బాబాగారి గురుపూజోత్సవమును విజయవంతం కావింతురని వారు కోరారు. అలాగే 27 సోమవారం సాయంత్రం 5 గంటలకు బాబా మందిరం నుండి పామిడి పట్టణంలో ఉత్సవ విగ్రహం గ్రామోత్సవ కార్యక్రమం జరుపబడునని వారు తెలిపారు. కావున భక్తాదులు వారి వారి శక్తి మేరకు ధనరూపేనా, ధాన్య రూపేనా, వస్తురూపేనా, ఆభరణ రూపేనా సహాయసహకారం అందించగలరని కోరారు. విరాళములు ఇచ్చిన దాతల పేర్లు మైకులో ప్రతి గంటకొకసారి పదే పదే చదవబడునని, ఇచ్చిన విరాళములకు రసీదు ఇవ్వబడును కావున యావన్మంది భక్తాదులు సహృదయముతో సహాయ సహకారములతో కార్యక్రమాన్ని విజయవంతం చేసి షిరిడిసాయిబాబా కృపకు పాత్రులు కాగలరని మిక్కిలిగా వారు విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

ఉరవకొండలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా..
డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం



ఉరవకొండ,జూలై07.అక్షర టైమ్స్:- రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్య (ఒకేషనల్) విద్యార్థులకు తగిన తరగతి గదులు ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఉరవకొండ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్ మాట్లాడుతూ, ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక చెట్ల కిందే పాఠాలు వినాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కళాశాలలో ఎంఎల్‌టీఈ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్), ఎంపీహెచ్‌డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) వంటి వృత్తి విద్యా కోర్సులు లేకపోవడంతో ఉరవకొండ, వజ్రకరూరు తదితర మండలాలకు చెందిన విద్యార్థులు అనంతపురంలోని కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. అక్కడ కూడా సీట్లు పూర్తవడంతో ఆసక్తి ఉన్న విద్యార్థులు తమకు నచ్చని ఇతర కోర్సుల్లో చేరాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అందువల్ల ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఈ కోర్సులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని, సెమిస్టర్ పరీక్షలకు హాల్‌టికెట్లు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ సామగ్రిని పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదని విమర్శించారు. అవసరమైన విద్యా సామగ్రి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్, భీమేష్, వెంకటేష్, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సుధీర్, తిరుమలేష్, పవన్ బాబు, కళాశాల, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ వార్త జిల్లా పేజీలో మూడు కాలమ్‌ల వార్తగా ప్రచురించేందుకు అనువైన శైలిలో రూపొందించబడింది.

223 బూత్ నెంబర్లు సర్ ప్రోగ్రాం
తనిఖీ చేసిన తాసిల్దార్ రవి నాయక్

నల్లచెరువు,జూలై07.అక్షర టైమ్స్:- సర్ ప్రోగ్రాము ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించి నల్లచెరువు మండల తహసిల్దారు రవి నాయక్ ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. బూతు నెంబర్ 223అక్కడ బిఎల్ఓ లు తో ఈ కార్యక్రమం గురించి డిలే అవుతున్న సందర్భంగా త్వరగా కంప్లీట్ చేయాలని అవసరమైతే సలహాలు సూచనలు తీసుకోవాలని గట్టిగా సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన సమయంలో చేయాలని ఈ కార్యక్రమం కంప్లీట్ చేయాలని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్తి బిఎల్ఓ లు పార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు223బూతు కన్వీనర్ వాదులపల్లి మహబూబ్ బాషా పాల్గొనడం జరిగింది.

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం: ఆర్కే సూర్య

ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులకు ఘన సన్మానం

ఉరవకొండలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఉరవకొండ,జూలై07.అక్షర టైమ్స్:- అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా నాయకులు రేపాటి రామాంజనేయులు, ఆర్కే సూర్యలను ఉరవకొండ వర్కింగ్ జర్నలిస్టులు ఏళ్ల కృష్ణ సాయి, ఉమాపతి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా మాలపాటి శ్రీనివాసులు, అధ్యక్షుడిగా రేగటి భీమప్ప, ఉపాధ్యక్షులుగా వీరేష్, జి.టి. పాల్, సాల్మన్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా సుంకన్న, సహాయ కార్యదర్శులుగా ఓబులేసు, బలరాం, మధుబాబులను ఎన్నుకుంటూ జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. సమావేశంలో ఆర్కే సూర్య మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సంస్థ ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి జర్నలిస్టు సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఐక్యతతో ముందుకు సాగితే సమస్యల పరిష్కారం సులభమవుతుందని పేర్కొన్నారు. జిల్లా నాయకులు రేపాటి రామాంజనేయులు మాట్లాడుతూ, ఉరవకొండలో నూతన కమిటీ ఏర్పాటు కావడం సంతోషకరమని, నూతన బాధ్యతలు చేపట్టిన సభ్యులందరూ జర్నలిస్టుల కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గతంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన జర్నలిస్టు నాగరాజు కుటుంబానికి పీవీకే విద్యాసంస్థల అధినేత పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో ఆయన కుమారుడి పూర్తి విద్యాభారాన్ని చేపట్టేలా చేయగలిగామని గుర్తు చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. ఉరవకొండ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు జమీల్ బాషా మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలుపుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఒకే వేదికపై కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

చిన్నారి రిత్విక కుటుంబానికి స్వర్ణకార సంఘాల ఆర్థిక సాయం

నిందితురాలు స్వాతికి ఉరిశిక్ష విధించాలి

బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు

అనంతపురం,జూలై07.అక్షర టైమ్స్:- నాలుగేళ్లు కూడా నిండని తన కూతురు రిత్విక హత్యకు గురైన బాధను తట్టుకోలేక అనారోగ్యానికి గురైన రామాచారిని విశ్వకర్మ పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు, స్వర్ణకార కార్మిక, వర్తకులు పరామర్శించారు. పులివెందులలోని ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న రామాచారి కుటుంబానికి మంగళవారం భాస్కర్ బాబుతోపాటు స్థానిక స్వర్ణకార కార్మిక, వర్తక సంఘాల నాయకులు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ.. కూతురు మరణాన్ని జీర్ణించుకోలేక రామాచారి అనారోగ్యానికి గురికావడం బాధాకరమన్నారు. చిన్నారి రిత్వికను పొట్టనబెట్టుకున్న నిందితురాలు స్వాతికి కఠినమైన ఉరిశిక్ష పడేలా యావత్ రాష్ట్ర ప్రజల తరపున న్యాయపోరాటం చేస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పులివెందుల స్వర్ణకార సంఘం అధ్యక్షులు నూరుల్లా మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా రామాచారి కుటుంబానికి ఎలాంటి అవసరమొచ్చినా తామంతా ముందుంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు సనత్ కుమార్ ఆచారి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులంతా ఈ కుటుంబానికి అండగా ఉంటారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా స్వర్ణకార సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి ముష్టూర్ శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ.. తమ సంఘం తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక స్వర్ణకార సంఘ నాయకులు ప్రకాష్ ఆచారి, బొల్లు రవి, అమానుల్లా, కృష్ణమాచారి, షబ్బీర్, ఈశ్వరయ్య, ఖాదర్, మహేష్ ఆచారి, లోకేష్ ఆచారి, షాకీర్, పలువురు స్వర్ణకార కార్మికులు, వర్తకులు పాల్గొన్నారు.

ఘనంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

బుక్కరాయసముద్రం,జూలై 07.అక్షర టైమ్స్:- బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురంలో జెండా ఆవిష్కరణ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవం మరియు 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి మాదిగ సోదరుడు, సోదరి, యువత, ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేసిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర బుక్కరాయసముద్రం మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఎం. కిరణ్ బండారు గోపాల్, సాకే దాన, ఎం. రామాంజనేయులు, బండారు నాగన్న, సాకే రాజు, సాకే నాగరాజు, హరి, లక్ష్మీనారాయణ, పుల్లన్న, బాలప్ప, గంగాధర, డ్రైవర్ రాముడు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో ఘనంగా ప్రారంభమైన

అనంత క్రీడా ఛాంపియన్షిప్ క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి: ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం, జులై 07. అక్షర టైమ్స్:- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనంత క్రీడా ఛాంపియన్షిప్ లో భాగంగా బుక్కరాయసముద్రం మండల స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను బుక్కరాయసముద్రం మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ దాసరి సునీత ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడా పోటీలలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పిడిఎస్ మరియు పాఠశాల సిబ్బంది సమన్వయంతో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య ఎంపీపీ సునీత, ఎంపీడీఓ సాల్మన్, ఎంఈఓ-1 నవీద్, ఎంఈఓ-2 లింగ నాయక్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పెద్దన్న, మండల కోఆర్డినేటర్ నాగరాజు, కార్యక్రమ ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి, పీడీ హనుమేష్, తిప్పయ్య, వెంకటరమణ, వరలక్ష్మి తదితరులు.

జలదికి వెళ్లిన ఇమామ్ కాసింస్వామి

పామిడి, జూలై 07. అక్షర టైమ్స్:- స్థానిక పామిడి పట్టణంలోని బెస్తవీధిలో ప్రసిద్ధి చెందిన ఇమామ్ కాసిం దర్గా పీర్ల స్వాములు జలధికి వెళ్లాయి. బెస్త ఓబుల పతి ఆధ్వర్యంలో ఈదర్గాలో ప్రతి ఏటా చిన్న పీర్ల పండగ చాలా గొప్పగా జరుగుతుంది. మంగళవారం వీధిలోని యువకులు సమరోత్సహంగా పాల్గొని మేళ తరాలతో ఏ ఉసేని ఆల్ బిధాయే అంటూ పెన్నా నదిలోని జలధికి తీసుకువెళ్లారు. పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

ఓటరు నమోదు అధికారి జ.రమేష్ రెడ్డి

తాడిపత్రి/టౌన్,జూలై07.అక్షర టైమ్స్:- ఎస్ఐఆర్-2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఓటరు నమోదు అధికారి జి. రమేష్ రెడ్డి అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బిఎల్వో లు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, వాటిని సక్రమంగా పూరింపజేసి తిరిగి స్వీకరించడం, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, ఓటర్ల సందేహాల నివృత్తి, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన సూచనలు, సలహాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఓటరు నమోదు అధికారి జి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి నియోజకవర్గంలో మొత్తం 2,51,865 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,51,666 మందికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,57,220 ఫారాలను ఓటర్ల నుంచి తిరిగి స్వీకరించి డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. అనంతరం మిగిలిన ఫారాల సేకరణను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా బిఎల్వో లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రజల్లో అవగాహన కల్పించి సహకరించాలని కోరారు.

ఘనంగా పట్టణ వైసిపి ఉపాధ్యక్షుడు శివ జన్మదిన వేడుకలు

పామిడి,జూలై07.అక్షర టైమ్స్:- స్థానిక పామిడి పట్టణం వైసిపి పట్టణ ఉపాధ్యక్షుడు శివ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ నాయకులు జిల్లాకార్యదర్శి చెన్నకేశవరెడ్డి మరియు పట్టణ కన్వీనర్ ఈశ్వరరెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, పామిడిసూరి, పట్టణ ప్రధాన కార్యదర్శి,సుధాకర,రంగారెడ్డి, హరి,మహారాజ్, 6, వార్డు, ఇంచార్జ్ , బబ్లు,మహేష్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి, మీసాలురామచంద్ర , ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సాకే ఓబులేసు, బోర్ల పుల్లయ్య, డీలర్ రమణ, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు, ఉమేష్, పామిడి పట్టణ యూత్ ప్రెసిడెంట్,పెద్ద కాలవవినోద్, పామిడి పట్టణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు,శీనా, 4వవార్డ్,శివయ్య, పండు, కిరణ్,నాగరాజు, బాలు, రంగా,సాయి బోయ, ధన, ఉదయ్, వెంకటేష్, వెంకీ, శైలు, రాజు, బాబావాలి, వైసిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్..! పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ..!

భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం..

నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

ఎంఈఓ లు రాజేశ్వరి దేవి,గోపాల్ నాయక్

ధర్మవరం,జూలై07.అక్షర టైమ్స్:- నవోదయ విద్యాలయములో గల ఆరవ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ లు- రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని 2026 27వ సంవత్సరం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు నవోదయ పాఠశాలలో రాష్ట్రంలో ఆన్లైన్లో జులై 7వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా లేపాక్షిలో నవోదయ పాఠశాల ఉంది అని, ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులని తెలిపారు. కావున ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. నవోదయ పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ పూర్తిగా ఉచితంగా విద్యాబోధన, ఉచిత వసతి భోజనం, పాఠ్యపుస్తకాలు, క్రీడలు, ఎన్సిసి , స్కౌట్స్ అండ్ గైడ్స్ సౌకర్యాలు ఉంటాయి అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మొక్కలను పెంచి భవిష్యత్ తరాలకు నాంది పలకండి సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు

ధర్మవరం,జూలై07.అక్షర టౌమ్స్:- మొక్కలను పెంచి భవిష్యత్ తరాలకు నాంది పలకాలని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోర్టు ఆవరణములో వనమోత్సవములో భాగంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నేతృత్వంలో జడ్జీలు అందరూ కూడా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి వద్ద పరిసరాలలో మొక్కల పెంపకాలను చేపట్టి, వాటి పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలి అంటే మొక్కలు నాటడమే ప్రధాన ధ్యేయము అని వారు తెలిపారు. మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. చెట్లు పెంచడం వల్ల కాలుష్య నివారణ జరిగి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డిఎల్ఎన్ మూర్తి ,బాబా, రంగరాజ బట్టర్, రామాంజనేయులు, నరేంద్ర ,ప్రసాద్, సుబ్బరాయుడు ,కోర్టు సిబ్బంది కూడా పాల్గొని వారు కూడా మొక్కలు నాటారు.

ఆర్టీసీ పరిరక్షణ కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన

డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి ముత్యాలప్ప

ధర్మవరం,జూలై07.అక్షర టైమ్స్:- రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగులు, జులై 7 వ, 8వ తేదీలలో ఆర్టీసీ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన సమస్యలపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి, ముత్యాలప్ప మాట్లాడుతూ విద్యుత్ బస్సుల కొనుగోలు, మెయింటెన్స్, విధుల నిర్వహణ ఆర్టీసీ సంస్థ ద్వారానే చేపట్టాలని, ప్రైవేట్ విద్యుత్ బస్సుల సాకుతో మూసివేసిన డిపోలను వెంటనే తెరిపించాలని వారు డిమాండ్ చేశారు. శ్రీ శక్తి స్కీం జీరో టికెట్ మొత్తాన్ని ప్రభుత్వ సంస్థకు చెల్లించాలని, నాలుగు వేలు బస్సులు కొనుగోలు చేసి 15 వేల ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ శక్తి స్కీమ్ అమలులో సిబ్బంది మహిళా ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని తెలిపారు. జేఏసీ మెమోరాండంలోని డిమాండ్లను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు మనకొద్దు-ఆర్టీసీ విద్యుత్ బస్సులే ముద్దు అన్న నినాదాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముస్తఫా, మధుసూదన్, గోపాలప్ప, నజీర్ సాహెబ్, ఏ డి సిమాధవ , చలపతి, శివారెడ్డి, మీసాల శీనా తదితరులు పాల్గొన్నారు.

పి ఎస్ యు జాతీయ సదస్సును జయప్రదం చేయండి

పిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

ధర్మవరం,జూలై07.అక్షర టైమ్స్:- ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి ఎస్ యు) జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ధర్మవరం పట్టణంలోని ఎస్సీ హాస్టల్ నందు విద్యార్థులతో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. మంజుల నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని 1955 నుంచి విద్యార్థుల హక్కులు,విద్యా అవకాశాలు, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న పి ఎస్ యు విద్యార్థి సంఘం దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా రంగాన్ని కార్పొరేటీకరణ నుంచి కాపాడాలి, విద్యార్థుల పై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని అరికట్టాలి అని, అధిక ఫీజులను నియంత్రించాలి అని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జూలై 12న ఢిల్లీలో నిర్వహించనున్న పి ఎస్ యు జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని విద్య, ఉపాధి, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై చర్చించనున్నారని తెలిపారు.కావున విద్యార్థులు, యువజనులు,పెద్ద సంఖ్యలో పాల్గొని పి ఎస్ యు జాతీయ సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు